## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోటగిరి, జూన్ 22 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణాధికారి గోవర్ధన్ అన్నారు. కోటగిరిలోని పలు కాలనీల్లో శనివారం పర్యటించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం వివేకానంద హైస్కూల్‌లో విద్యార్థులకు దోమలతో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. సమావేశంలో సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్‌ఎంలు రోజా, శ్రీదేవి, మంజుల, ఆశ కార్యకర్తలు సుజాత, స్వప్న, అనురాధ, గంగామణి, అనిత, ప్రిన్సిపాల్ రజనీ, గోగినేని శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో విజయ్‌కుమార్‌కు డాక్టరేట్


డిచ్‌పల్లి, జూన్ 22 : టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి దోసరపు విజయ్‌కుమార్.. డాక్టర్ వాసం చంద్రశేఖర్ పర్యవేక్షణలో 'డిజైన్ ఆఫ్ హైలీ ఎఫిషియంట్ హెతేరోజెనెస్ కాటలీస్ట్స్ ఫర్ ది సెలక్టివ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ బయోమాస్ దేరివేడ్ ప్లాట్‌ఫామ్ మోలేకల్స్ టు వాల్యూ ఆడేయ్ ప్రొడక్ట్స్' అంశంపై పరిశోధన చేశారు. శనివారం నిర్వహించిన మౌఖిక పరీక్షకు చీఫ్ సైంటిస్ట్, హైదరాబాద్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డాక్టర్ వేణుగోపాల్ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్‌గా హాజరై ప్రశ్నలు వేశారు. ఆచార్యులు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్‌డీ ప్రదానానికి ఆమోదం తెలిపారు. బహిరంగ మౌఖిక పరీక్షకు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ అధిపతి డాక్టర్ వాసన్ చంద్రశేఖర్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్ డాక్టర్ అరుణ, డాక్టర్ బోయపాటి శిరీష, కాంట్రాక్ట్ అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అల్పాహారంలో బల్లి' ఘటన పునరావృతం కాకుండా చూడాలి

డిచ్‌పల్లి, జూన్ 22 : టీయూ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులకు శుక్రవారం అందించిన అల్పాహారంలో బల్లి వచ్చిన ఘటనపై సంబంధిత అధికారులు స్పందించాలని గిరిజన శక్తి విద్యార్థి సంఘ్ వర్సిటీ అధ్యక్షుడు శ్రీనూనాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో సైతం ఇలాంటి ఘటనలు జరిగాయని, పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అల్పాహారంలో బల్లి పడితే యూనివర్సిటీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేశ్ అన్నారు. జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనాన్ని అందించని కేర్‌టేకర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహేశ్, నగర అధ్యక్షుడు గణేశ్, వేణు, రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెంటే మేము..

రుద్రూర్/ చందూర్, జూన్ 22 : బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా.. ఆయన వెంటే ఉంటామని రుద్రూర్ నాయకులు అన్నారు. రుద్రూర్‌లో వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. పోచారాన్ని చందూర్ మండల నాయకులు హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.



ప్రైవేట్ పాఠశాలలపై విద్యార్థి సంఘాల దాడులను ఆపాలని కోరుతూ ట్రస్మా ఆధ్వర్యంలో పాఠశాలల నిర్వాహకులు డీఈవో దుర్గాప్రసాద్‌కు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల నిర్వహణకు సహకరించాలని 30 పాఠశాలల నిర్వాహకులు కోరారు.
– ఖలీల్‌వాడి, జూన్ 22

# అభివృద్ధి పనులకు రూ.6 కోట్లు



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్, హాజరైన ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు

- డివిజన్‌కు రూ. 10 లక్షల చొప్పన కేటాయింపు
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నగర మేయర్ నీతూకిరణ్

ఖలీల్‌వాడి, జూన్ 22 : నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 60 డివిజన్లలో అభివృద్ధి పనులకు రూ. 6 కోట్లు కేటాయించామని నగర మేయర్ దండు నీతూకిరణ్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేటర్లు వారి పరిధిలో ఉన్న సమస్యలను సమావేశంలో వివరించారని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా మున్సిపల్ శాఖ పని చేస్తుందని తెలిపారు. నగరంలోని ఒక్కో డివిజన్‌లో అభివృద్ధి పనులకు రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 6 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మున్సిపల్ కార్మికుల వేతనాల విషయంలో చర్చించామని అన్నారు.

**తర్వాతి సమావేశానికైనా మీడియాకు అనుమతిస్తారా..?**

మున్సిపల్ సమావేశాలకు మీడియాను అనుమతించాలని గత ఫిబ్రవరి 23న జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇందుకు సంబంధించిన జీవోను రద్దు చేసేందుకు ప్రభుత్వాన్ని కోరుతామని చెప్పినప్పటికీ, కౌన్సిల్ సమావేశాలకు మీడియాను ఈసారీ అనుమతించలేదు. దీంతో అభివృద్ధికి ఎంతవరకు బడ్జెట్‌ను కేటాయించారు, కార్పొరేటర్లు ఏ సమస్యలను విన్నవిస్తున్నారు తదితర వివరాలు ప్రజలకు తెలియకుండానే ఉండిపోతున్నాయని పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు మీడియాను అనుమతించే విధంగా జీవోను తీసుకురావాలని కార్పొరేటర్లు కోరుతున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ మకరంద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ మేయర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు ట్రోఫీ అందజేత



ట్రోఫీని అందుకుంటున్న గోన్‌గొప్పుల జట్టు

ధర్పల్లి, మే 13 : మండలంలోని గోవింద్‌పల్లిలో గోలెం భూషణ్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను శనివారం అందజేశారు. నెలరోజుల పాటు టోర్నమెంట్‌ను నిర్వహించారు. విజేతగా నిలిచిన గోన్‌గొప్పుల జట్టుకు రూ.15 వేల నగదు, ట్రోఫీ, రన్నరప్‌గా నిలిచిన అన్సాన్‌పల్లి జట్టుకు రూ.7 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రావణ్, నితిన్, అజయ్, దినేశ్, సుమన్, మధు, నాయకులు రవి, గంగరాజ్యం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వేను పూర్తిచేయాలి

పొతంగల్/ కోటగిరి, జూన్ 22 : మిషన్‌భగీరథ సర్వేను త్వరగా పూర్తిచేయాలని డీఎల్పీవో సాయిబాబా సిబ్బందికి సూచించారు. పొతంగల్ మండలకేంద్రంలోని బీసీ కాలనీలో కొనసాగుతున్న సర్వేను ఆయన శనివారం పరిశీలించారు. కుళాయిల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట మారుతి, కార్యదర్శులు చంద్రకాంత్, రాజు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో పంచాయతీ కార్యదర్శులు శనివారం సర్వే చేపట్టారు. సర్వేను ఎంపీవో మారుతి పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శులు రఘుపతిరెడ్డి, ఉమాకాంత్, అనిత్, రాజేశ్వరి, శ్రీవాణి, కవిత, ఈశ్వర్, సుమలత, శ్వేత పాల్గొన్నారు.

## 'జడ్పీ మీటింగ్‌లో కరెంట్ పోలేదు'

కంఠేశ్వర్, జూన్ 22 : నిజామాబాద్ జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అంతరాయం చోటు చేసుకోలేదని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ రవీందర్ శనివారం వెల్లడించారు. సమావేశం మధ్యలో కొద్దిక్షణాలు మాత్రమే సాంకేతిక లోపం తలెత్తిందని స్పష్టంచేశారు.



ధర్పల్లి మండలకేంద్రంలోని పెద్దచెరువు కట్టపై ఉన్న గంగమ్మ ఆలయ జాతరను గంగపుత్రుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవమూర్తుల పల్లకీని ధర్పల్లి, సీతాయిపేట్ గ్రామాల్లోని ప్రధానవీధుల గుండా ఊరేగించారు. ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి దంపతులు, మహిళలు స్వామి వారి పల్లకీ రథం చుట్టూ జలాభిషేకం చేశారు.
– ధర్పల్లి, జూన్ 22



జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శనివారం రాత్రి నిర్వహించిన బీఆర్ అంబేద్కర్ జీవితచరిత్ర 'సంఘం శరణం గచ్చామి' నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. హైదరాబాద్ కళాకారులు, అభ్యుదయ ఆర్ట్స్ జగ్గరాజు నేతృత్వంలో గంటన్నర పాటు నాటక ప్రదర్శన కొనసాగింది. ప్రదర్శనను తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
– సుభాష్‌నగర్, జూన్ 22

## మహిళలను డ్వాక్రా సంఘాల్లో చేర్పించాలి

- డీఆర్డీవో సాయాగౌడ్
- మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లాస్థాయి శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్డీవో సాయాగౌడ్

డిచ్‌పల్లి, జూన్ 22 : మహిళలను డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా చేర్పించాలని డీఆర్డీవో సాయాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణ కేంద్రంలో రాష్ట్ర మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లాస్థాయిలో శిక్షణ కార్యక్రమన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీఆర్డీవో హాజరై మాట్లాడారు. రానున్న ఐదేండ్లలో లక్ష కోట్లను ఎస్‌హెచ్‌జీలకు లింక్ చేయాలని, ఇందులో రూ. 25 వేల కోట్లు వ్యాపారాభివృద్ధికి వినియోగించేలా చూడాలని సూచించారు. అమ్మ ఆదర్శ స్కూళ్లలో వీవో ప్రెసిడెంట్ ద్వారా మరమ్మతులు, మౌలిక వసతులు, యూనిఫామ్సను స్వయం సహాయక సంఘ మహిళల ద్వారా కుట్టించామని తెలిపారు. డ్వాక్రా బజార్ల ద్వారా మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. మీ సేవా సెంటర్లు, బ్యాంకింగ్ జనరల్ లావాదేవీలు, ఎస్‌హెచ్‌జీల ఆర్థిక లావాదేవీలు, క్యాంటీన్లను మహిళలతో నిర్వహించడ తదితర పనులకు మొత్తం 11 లక్షల మందిని మహిళా శక్తి పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డీఆర్డీవో రవీందర్, డీపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం

## మున్నూరుకాపు మండల కార్యవర్గం ఎన్నిక

ఇందల్వాయి, జూన్ 21 : మున్నూరుకాపు మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుట్ట గంగాధర్, ఉపాధ్యక్షుడిగా ఎల్ఐసీ గంగాధర్, ప్రధానకార్యదర్శిగా సాధు రవి, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా దొంతుల గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని మున్నూరుకాపు సంఘ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘ పెద్దలు సాంబారు మోహన్, పులి సాగర్, దశరథ్, విజయ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

- **మరమ్మతుల పనుల్లో వేగం పెంచాలి -** కోటగిరి, జూన్ 22 : అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కొనసాగుతున్న మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీవో మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాంపూర్, సుద్దులంలో పాఠశాల మరమ్మతుల పనులను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం నర్సరీలను పరిశీలించారు.
- **ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలి -** ఇందల్వాయి, జూన్ 22 : మండలకేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో పనిచేస్తున్న ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెడికల్ ఆఫీసర్ సంతోష్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆశవర్కర్లకు పరీక్షను నిర్వహించే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మెడికల్ ఆఫీసర్‌కు అందజేశారు.

## త్వరలో రైతులకు పరిహారం అందజేస్తాం

నవీపేట,జూన్ 22: జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు త్వరలోనే ప్రభుత్వం పరిహారం అందచేస్తుందని నిజామాబాద్ ఆర్డీవో రాజేందర్ కుమార్ తెలిపారు. మండలంలోని కోస్లీ శివారులో హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులతో శనివారం మాట్లాడారు. పరిహారం మంజూరవగా, రైతులు సైతం తమ భూములను హైవే శాఖ అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు. హైవే నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఆర్డీవో వివరించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ దేవిసింగ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



పుస్తకాలను పంపిణీ చేస్తున్న శివప్రసాద్

బోధన్ రూరల్ , జూన్ 22: బోధన్ మండలం అమ్దాపూర్, ఊట్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుడు శివప్రసాద్ ఉద్యోగ విరమణ సందర్భంగా శనివారం 150 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సూర్యకుమార్, ప్రధానోపాధ్యాయుడు ధన్‌రాజ్, గ్రామస్తులు సత్యనారాయణ, కృష్ణ గుప్తా, ఉమారాధ, పాపరావు, శివకుమారి, వాసవతి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

- ఇసుకాసురులపై చర్యలు తీసుకోవాలి
- తహసీల్దార్, ఎస్సైకి బీఆర్ఎస్ నాయకుల వినతి



మోర్తాడ్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్, జూన్22: మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, జడ్పీటీసీ బద్దం రవి అన్నారు. శనివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నాయకుడి ప్రోద్బలంతో ఆ పార్టీ నాయకులు కొందరు వాగులు, ఒర్రెల నుంచి పగలు, రాత్రి అని తేడా లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని తెలిపారు. అధికార దాహంతో కొందరు చేస్తున్న ఈ అక్రమ దందాను అరికట్టాలన్నారు. ప్రకృతి సహజ వనరులను దోచుకోవడం ఇలాగే కొనసాగితే ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అనంతరం ఇసుక అక్రమరవాణాను అరికట్టాలని కోరుతూ తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్సై అనిల్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్, మార్కెట్‌కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాపాయి పవన్, ఎంపీటీసీ అశోక్, కో–ఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్, బోగ ఆనంద్, యూసుఫ్, సుభాష్, దడివె నవీన్, గంధం మహిపాల్, చిన్నరాజేశ్వర్, ఏనుగు రాజేశ్వర్, గంగాధర్, దేవదాస్, సాయిరాం, చిన్నారెడ్డి, మరళి, రోహిత్, సంజయ్, ఉదయ్, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

## ఎత్తిపోతలకు నిధులు మంజూరు చేయాలి

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రైతు నాయకుల వినతి**

నందిపేట్, జూన్ 22: నందిపేట్, డొంకేశ్వర్ మండలాలతోపాటు కొత్త, పాత ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయాలని స్థానిక నాయకులు శనివారం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వినయ్‌రెడ్డి, ఇంద్రుడు, మారంపల్లి ఎత్తిపోతల కమిటీ చైర్మన్ భోజారెడ్డి, ఆయా ఎత్తిపోతల పథకాల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మోర్తాడ్/ రెంజల్, జూన్ 22: రైతు రుణమాఫీ అమలుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మోర్తాడ్, రెంజల్ మండలం తాడ్‌బిలోలి గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

## స్పాట్ అడ్మిషన్‌ల కోసం దరఖాస్తులు

రెంజల్, జూన్ 22 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బలరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి పదో తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ బోనాఫైడ్, ఆధార్‌తోపాటు ఫొటోలతో ఈనెల 24న ఉదయం 10గంటలకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నిర్వహించే ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారని తెలిపారు.

## సంక్షిప్తంగా..

- **నేడు పెగడాపల్లిలో మెగా వైద్య శిబిరం :** బోధన్ రూరల్, జూన్ 22: బోధన్ మండలంలోని పెగడాపల్లి లో స్టార్ దవాఖాన (హైదరాబాద్) సౌజన్యంతో పెగడాపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారంఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
- **స్తంభాలకు దీపాలు ఏర్పాటు చేయాలి:** ఏర్గట్ల, జూన్ 22 : మండలంలోని అన్ని గ్రామా ల్లో దీపాలు లేని విద్యుత్ స్తంభాలకు కొత్తగా లైట్లు ఏర్పాటు చేయాలని ఎంపీవో శివచరణ్.. గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఈ మేరకు ఆయన శినివారం ఒక ప్రకటన విడుదల చేశా రు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ స్తంభాల వద్ద చీకటి లేకుండా చూడాలని పేర్కొన్నారు.
- **రేపు మండల సర్వసభ్య సమావేశం:** మాక్లూర్, జూన్ 22: మాక్లూర్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 25న ఎంపీపీ మాస్త ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జైక్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు హాజరవుతారని పేర్కొన్నారు.
- **ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ తీసుకోవాలి:** మాక్లూర్, జూన్22: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవాలని ప్రిన్సిపాల్ గంగారాం కోరారు. పదో తరగతి ఉత్తీర్ణులైన , విద్యార్థులకు వొకేషనల్ కోర్సుతోపాటు అన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మాక్లూర్, మాదాపూర్ గ్రామాల్లో ప్రిన్సిపాల్, లెక్చరర్లు పర్యటించి, ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.
- **27న వారసంత వేలం:** నందిపేట్, జూన్ 22 : నందిపేట్ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 27న వారసంత వేలం నిర్వహించనున్నట్లు కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తైబజార్ (వారసంత)కు రూ.50 వేలు, రోజు వారి సంతకు రూ.30వేలు డిపాజిట్ ఉదయం 10గంటలలోపు చెల్లించాలని సూచించారు.గతంలో బకాయిలు ఉన్నవారు వేలంలో పాల్గొనడానికి అనర్హులని తెలిపారు.
- **బీసీ కులగణన వెంటనే చేపట్టాలి:** వేల్పూర్, జూన్ 22 : దేశంలో బీసీ కులగణన వెంటనే చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మొండి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లేసే యంత్రాలుగానే చూశాయే తప్ప, జీవన ప్రమాణాలు పెంచేందుకు చేసిందేమీలేదన్నారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక స్వాతంత్ర్యం మాత్రం ఇంకా రాలేదన్నారు. బీసీలకు అన్ని రంగాల్లో దక్కాల్సిన వాటా దక్కలేదన్నారు.
- **అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం:** రెంజల్, జూన్ 22 : మండల కేంద్రంలోనికేంద్రంలోని నాల్గో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించినట్లు టీచర్ సురేఖ తెలిపారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.
- **కిరాణా దుకాణంలో చోరీ:** రెంజల్, జూన్ 22: మండలంలోని కళ్యాపూర్‌లో ఓ కిరాణా దుకాణంలో చోరీ జరిగినటు ఎస్సై సాయన్న తెలిపారు. బోర్గాం గంగాధర్ తన కిరాణ, దుకాణాన్ని శనివారం తెరిచి చూడగారూ.11వేల విలువ చేసే వస్తువులు, రూ.8500 నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. గుర్తు తెలియని వ్యక్తి తాళం పగుల గొట్టి చోరీకి పాల్పడినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు.

## మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ

భీమ్‌గల్, జూన్ 22 : మండలంలోని దేవక్కపేట్ గ్రామం హరిసింగ్ నాయక్ తండాలో డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి మినీ వాటర్ ట్యాంకు నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను చూసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ సొంత డబ్బులతో మినీ వాటర్ ట్యాంకును నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సాయిలు, రవి, శ్రావణ్, నర్సయ్య, రవి, మోహన్, సురేశ్, మహిళలు పాల్గొన్నారు.

## జీపీ కార్యదర్శిని బదిలీ చేయవద్దని వినతి

బోధన్ రూరల్, జూన్ 22: బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణను బదిలీ చేయవద్దని కోరుతూ గ్రామస్తులు శనివారం డీపీవో తరుణ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ గ్రామంలోని ప్రతి సమస్యలను తన పరిధి మేరకు పరిష్కారం చూపుతూ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మూడేండ్ల నుంచి వంద శాతం పన్ను వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు.

## 'నీట్ పరీక్షను తక్షణమే రద్దుచేయాలి'

మాక్లూర్, జూన్ 22: నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని పీవైఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దెశెట్టి సాయిరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్‌ను రూ.30లక్షలకు అమ్మడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఎంపీ అర్వింద్ ఇంటి ముట్టడిని విద్యార్థి సంఘాలు నిర్వహిస్తే పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని పేర్కొన్నారు. లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థి యువజన సంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


pnb | పంజాబ్ నేషనల్ బ్యాంక్ | (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ SASTRA, సర్కిల్ కార్యాలయం–సికింద్రాబాద్
రెండవ అంతస్తు, మహర్షి హౌస్, రోడ్ నెం. 3,
బంజారా హిల్స్, హైదరాబాద్–500 034.
[ఫోన్ నెం. 040-23147032, 23147052] [ఇ–మెయిల్: cs8313@pnb.co.in]

**స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేసిన, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **నిర్మాణాత్మక / భౌతిక/ లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తి, సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్/ బ్యాంక్‌కు బకాయివున్న మొత్తాలను రాబట్టుకొనుటకు ఇందులో దిగువ వివరించిన పట్టికలో తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే "** పద్ధతిన విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా వివరాలు సంబంధిత ఆస్తులకు ఎదురుగా దిగువ పట్టికలో తెలుపబడినవి.

**సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్**

| క్ర. సం. | శాఖ పేరు ఖాతా పేరు రుణగ్రహీత/హామీదారుల పేరు & చిరునామా | తనఖా పెట్టిన స్థిరాస్తుల వివరణ/ యజమాని పేరు (ఆస్తి (ఆస్తుల) తనఖాదారులు) | A) SARFESI చట్టం 2002లో సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది. B) బకాయి మొత్తం. C) SARFESI చట్టం 2002లో సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత తేది. D) స్వాధీనత స్వభావం లాంఛనప్రాయ/ భౌతిక/నిర్మాణాత్మక | A) రిజర్వు ధర B) బయానా C) బిడ్ పెంపుదల మొత్తం | ఇ–వేలం తేదీ/ సమయం |
|---|---|---|---|---|---|
| 1. | **నిజామాబాద్ శాఖ (086210) M/s. శ్రీ యోగేశ్వర ట్రేడింగ్ కంపెనీ (యజమాని: Sh. చింత రవీందర్)**, 7–1–48/15AB, మిర్చి కాంపౌండ్, నిజామాబాద్–503 001. **రుణగ్రహీత: Sh. చింత రవీందర్ తండ్రి: చింత వెంకటేశం, హామీదారు: Sh. చింత వెంకటేశం, తండ్రి: శ్రీ నాగభూషణం.** | **షెడ్యూల్: ఎ:** నిజామాబాద్ మున్సిపల్ లిమిట్స్ పరిధిలో నిజామాబాద్, అంబర్‌పేట వద్ద గల 133.62 చ.గజాలు లేదా 111.72 చ.మీటర్ల విస్తీర్ణం, D.No.2–8–780/6 వద్ద నివాస భవనం (రెండు అంతస్తుల ఇల్లు) యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** విక్రయదారు ఇల్లు, **దక్షిణం:** మున్సిపల్ లేన్, **తూర్పు:** ఉమ్మడి త్రోవ, **పడమర:** డా. బాబు ఆస్తి. **షెడ్యూల్: బి:** నిజామాబాద్ మున్సిపల్ లిమిట్స్ పరిధిలో నిజామాబాద్, అంబర్‌పేట వద్ద గల 133.62 చ.గజాలు లేదా 111.72 చ.మీటర్ల విస్తీర్ణం, D.No.2–8–780/6 వద్ద నివాస భవనం (రెండు అంతస్తుల ఇల్లు) యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** విక్రయదారు ఇల్లు, **దక్షిణం:** మున్సిపల్ లేన్, **తూర్పు:** ఉమ్మడి త్రోవ, **పడమర:** డా. బాబు ఆస్తి. | A) 18-05-2023 B) 30-04-2024 నాటికి రూ. 40,55,994.29 + వర్తించు విధంగా దానిపై భవిష్యత్ వడ్డీ + ఖర్చులు. C) 19-08-2023 D) లాంఛనప్రాయ స్వాధీనం | A) రూ. 1,13,82,300/- B) రూ. 11,39,000/- C) రూ. 1,00,000/- *ఒక నాచ్ (Notch) అధికం నుండి బిడ్డింగ్ ప్రారంభమగును | 23-07-2024న ఉ॥ 11.00 గం. నుండి సా॥ 4.00 గం. వరకు |

**ఇ–వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:**
అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిర్దేశిత నియమ నిబంధనలకు మరియు దిగువ ఇచ్చిన తదుపరి నిబంధనలకు లోబడి ఉంటుంది.
1. ఆస్తులు **"ఎక్కడ ఎలా వున్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే పద్ధతిన** విక్రయించబడతాయి.
2. పైన ఇందులో షెడ్యూల్‌లో నిర్దిష్టపరిచిన సెక్యూర్డ్ అసెట్ల వివరాలు అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుడు నివేదిక లేదా వదిలివేయడానికి సంబంధించి జవాబుదారికారు.
3. అమ్మకం **23-07-2024**న వెబ్‌సైట్ **http://www.mstcecommerce.com** వద్ద ఏర్పాటు చేసిన ఇ–వేలం ప్లాట్ ఫారం ద్వారా దిగువ సంతకందారుచే నిర్వహించబడును.
4. అమ్మకం సవివర నియమ నిబంధనలకు **www.pnbindia.in, www.mstcecommerce.com** లను చూడండి.
5. సెక్యూర్డ్ క్రెడిటార్లకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు: అధీకృత అధికారి సదరు ఆస్తికి సంబంధించి అటువంటి సమాచారం కలిగి వుండలేదు. అయితే, బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తమ స్వంత విచారణలు జరుపుకోగలరని సూచించడమైనది.

**సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)కు నిబంధన మరియు రూల్ 8(6) క్రింద 15/30 రోజుల అమ్మకం ప్రకటన**

తేది: **23-06-2024**, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్



నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **NARSU SOLLA**, R/o. H.No.1-10/2, Bejjora, (M) Bheemgal, (D) Nizamabad. Changed my Surname/Name as **SULLA NARSUBAI** W/o.NADPI GANGARAM
**NTZ-324942**

**WANTED TEACHERS**
★Wanted Teachers to Teach Telugu, Hindi, English, Maths, Physics, Biology and Social Note: Wanted Lady Accountant, Little Heart High School, Namdevwada, Nzb. Nursery to X Std. Contact No. 8309582476
**NTZ-324943**

**WANTED**
★**Corel Draw Photo Shop** Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
**NT-97639-All**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.